



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 11 డిసెంబర్ 2025


# "నువ్వా నేనా".....?

ఏకతాటిపై పోరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కొత్త బొమ్మ బొరుసు ముఖం

సేవ చేసిన నాయకుల్లోనూ మద్యం మనీ బలంతో పెరిగిన ప్రతిస్పర్ధ

అధికార యంత్రాంగంపై 'చూసే మైనస్, చూసినట్లే కానట్టే ప్లస్' ఆరోపణలు

నేడు తీర్పు చెప్పే రోజు అభివృద్ధి ముఖమా? లేక మనీ పవర్ ముఖమా?



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ఈసారి సాధారణ ఎన్నికలు కాలేదు.అభివృద్ధి, సేవా భావం, సామాజిక కార్యక్రమాలు ఒక వైపు నిలిస్తే మద్యం, మనీ, మరో వైపు అసలు యుద్ధరంగంగా మారాయి.ప్రభుత్వం ఏర్పడిన కొన్ని గ్రామాల్లో శరవేగంతో అభివృద్ధి చేసిన నేతలు ఉన్నా ప్రత్యర్థులు డబ్బు బలం, కులవర్గ సమీకరణాల బలం, పార్టీ యుక్తి బలం తీవ్ర పోటీకి దిగారు.కొన్ని గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా స్వచ్ఛందంగా సేవలు చేస్తున్న, గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలు చేసిన నాయకులకూ అదే గ్రామాల్లో భారీగా ఆర్థిక బలం ఉన్న నేతలను పోటీలో దింపి "నువ్వా నేనా" అనే రకమైన గట్టి పోటీ రంగం సిద్ధమైంది.ఒక పార్టీ అభ్యర్థి నిలిస్తే,మిగతా పార్టీలు అన్నీ ఒకే వైపు నిలబడి వారికి వ్యతిరేకంగా మరో అభ్యర్థికి పెట్టి మద్దతు ఇచ్చిన దృశ్యాలు అధికంగా కనిపించాయి.గ్రామాల్లో అభ్యర్థుల ఎంపికలో

మిగతా 2 లో..

## ఎన్నికల సిబ్బందికి ఏర్పాట్లు చేయని

# ఎన్నికల అధికారి ఎంపిడిఓ

- నామినేషన్ ప్రక్రియలో భాగంగా సిబ్బందికి కేజీబీవీ హాస్టల్ లో ఒక్కరోజు భోజనాలు ఏర్పాటు చేసిన ఎంపీడీవో

- రాత్రి భోజనంతో పాటు ఏర్పాట్లు గురించి సిబ్బంది అడిగితే ర్యాష్‌గా మాట్లాడి వెళ్లిపోయిన ఎన్నికల అధికారి సీతారావమ్మ



**రేగోడు మేజర్ న్యూస్:**

ఎన్నికల విధులకు వచ్చిన పోలింగ్ సిబ్బందికి వసతులు ఏర్పాటు చేయకపోవడంతో సిబ్బంది ఆందోళనకు దిగిన సంఘటన మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఆయా ప్రాంతాల నుంచి ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చిన తమకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎంపీడీవో తో తెలుపగా.. ఎన్నికల విధులు చేయడానికి వచ్చారా.. ఎంజాయ్ చేయడానికి వచ్చారా అంటూ తమతో ఎంపీడీవో రాష్ గా మాట్లాడారని ఎన్నికల సిబ్బంది విలేకరులతో తెలిపారు. మహిళలమైన తాము సరైన వసతులు లేకపోతే ఎలా ఉంటుందంటూ ప్రశ్నించారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిధులను కేటాయించినప్పటికీ.. ఇటీవల ఒక రోజు స్థానిక కస్తూర్బా గాంధీ

మిగతా 2 లో..

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విజేత గీతం

**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

## విజేతల బృందానికి 1.5 లక్షల నగదు పురస్కారం




ాతీయ స్థాయి పోటీలలో గీతం విద్యార్థులు మరోసారి రాణించారు. అహ్మదాబాద్ (గుజరాత్) నోడల్ సెంటర్ లో ఇటీవల జరిగిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) 2025ను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు జట్టు గెలుచుకుంది. ఆ జట్టు వినూత్న సాంకేతిక పరిష్కారాన్ని మెచ్చిన జ్యూరీ ?1.5 లక్షల నగదు పురస్కారాన్ని అందజేసి సత్కరించింది.బీటెక్ సీఎస్ఈ %ఉ% ఏఐఎంఎల్ రెండో యేడాది విద్యార్థులు కె.కృష్ణప్రియ, అబ్దుల్ బాసిత్ హసన్ షేక్, కె.అమోఘ్, కర్మన్ ఘూట్ యశ్వంత్, యుక్త చావలి, శరణ్య మదీనాలతో కూడిన విజేత బృందం %-% ప్రభుత్వ ఈ-కన్సల్టేషన్ మాడ్యూల్ ద్వారా సమర్పించే ప్రజా వ్యాఖ్యల యొక్క సెంటిమెంట్ విశ్లేషణ కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత వేదికను అభివృద్ధి చేసింది. విధాన రూపకర్తలు సెంటిమెంట్, విధాన వైఖరిని వర్గీకరించడం, సారాంశాలను రూపొందించడం, సాక్ష్యం ఆధారిత నిర్ణయం తీసుకోవడాన్ని ప్రారంభించడం ద్వారా ముసాయిదా చట్టాలు, నిబంధనలపై పౌరుల అభిప్రాయాన్ని పెద్ద మొత్తంలో సమర్థవంతంగా విశ్లేషించడానికి ఈ ఏఐ వేదిక సహాయ పడుతుంది.ఈ బృందానికి మార్గదర్శి (మెంటార్)గా వ్యవహరించిన డాక్టర్ చంద్రశేఖర్ ఉద్దగిరి, విద్యార్థుల విజయం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. 'ఈ అద్భుతమైన బృందానికి మార్గదర్శకత్వం వహించడం చాలా గర్వకారణం. వారి పరిష్కారం, దాని ఆవిష్కరణ, సాధించగల ప్రభావం జ్యూరీని ఆకట్టుకుంది. వారి కృషి, అంకితభావానికి విద్యార్థులందరికీ అభినందనలు' అని ఆయన వ్యాఖ్యానించారు. గీతం హైదరాబాదులోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) సహకారానికి డాక్టర్

మిగతా 2 లో..

## జోరుగా సర్పంచ్ రాజా గౌడ్ ప్రచారం:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**



5 లో..

# "నువ్వా నేనా"......?



(మొదటి పేజీ తరువాయి..)

అసలు రాజకీయాల కంటే లెక్కలు, వర్గాలు, డబ్బు సామర్థ్యమే ప్రధాన ప్రమాణాలు అయ్యాయనే విమర్శలు వెల్లువెత్తాయి.విచ్చలవిడిగా మనీ మద్యం పంపిణీ అధికారులు మాత్రం 'చూశామా? చూడలేదా?' అన్నట్టు వ్యవహరించారు

ఎన్నికల కోడ్ ఉన్నా

గ్రామాల్లో విచ్చలవిడిగా మనీ పంపిణీ, మద్యం సరఫరా జరిగిందనే ఆరోపణలు బలంగా వినిపించాయి.కొన్ని గ్రామాల్లో ఇది బహిరంగ సత్యంలా మారినప్పటికీ,అధికార యంత్రాంగం మాత్రం "చూసే మైనస్ చూసినట్లే కానట్టే ప్లస్" అనే విధంగా వ్యవహరించిందని ప్రజలు పెద్దఎత్తున వ్యాఖ్యానిస్తున్నారు.ఓటరి నాడు నేడు నిర్ణయం అభ్యర్థుల సేవాస్ఫూర్తిని ఓటరు గుర్తుపెట్టుకుంటాడా ? మనీ%-%మద్యం యంత్రాంగాన్ని ప్రోత్సహిస్తాడా?అభివృద్ధి చేయాలనే సంకల్పానికే ఓటు వేస్తాడా? నోటుకు వచ్చిన నోట్లకే మొగ్గు చూపుతాడా?ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం నేడు ఓటరి తీర్పులోనే దాగుంది.ఈ ఎన్నికలు గ్రామాల్లోని అసలు రాజకీయ తీరును మరోసారి స్పష్టంగా చూపించాయి అభివృద్ధి, సేవా భావం, నాయకత్వం, విలువలు ఒకవైపు మద్యం, మనీ, మరోవైపు.ఎటు మొగ్గిందో నేడు తేలనుంది.

## ఎన్నికల సిబ్బందికి ఏర్పాట్లు చేయని

# ఎన్నికల అధికారి ఎంపిడిఓ

(మొదటి పేజీ తరువాయి..)

పాఠశాలలో భోజనాలు ఏర్పాటు చేయించడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంపీడీవో సీతారావమ్మను వివరణ కోరగా.. ఎన్నికల సిబ్బంది గుంపులో గోవిందం లాగా ఏదో ఒకటి మాట్లాడుతుంటారు నేను కలెక్టరేట్లో మీటింగ్ లో ఉండడం జరిగింది. ఒక్కరోజు మాత్రమే కేజీబీవీ హాస్టల్లో సిబ్బందికి ఎస్ ఓ గారికి 1500 డబ్బులు, సామాగ్రి ఇచ్చి భోజనాలు ఏర్పాటు చేసిన మాట వాస్తవమేనని అన్నారు. ఎన్నికల నిధులు మన మండలానికి ఎంత వచ్చింది అని ప్రశ్నించగా, వాళ్ల టీఏడీలకు సరిపోయేంతగా నే ఉందని అన్నారు. భోజనాలు, మిగతా ఏర్పాట్లకు బిల్లులు ఎలా తీసుకుంటారు.. బిల్లు పెట్టి తర్వాత తీసుకుంటారా.. అని ప్రశ్నించగా తీగ లాగితే డొంక కదిలినట్లు ప్రశ్నించడం ఏమిటని సమాధానాన్ని ఎంపీడీవో దాటవేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించాలి

**తూప్రాన్ మేజర్ న్యూస్ :**




గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపట్టే దిశగా ప్రిసైడింగ్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎన్నికల అధికారి మరియు ఆర్.డి.ఓ తూప్రాన్ జయ చంద్రా రెడ్డి మంగళవారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో పోలింగ్ ప్రారంభానికి ముందు చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్‌లో అవసరమైన సామగ్రి, ఏజెంట్ల పర్యవేక్షణ, ఓటర్ల నిర్వహణ, మరియు పోలింగ్ సమయంలో ఎదురయ్యే వివిధ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రత్యేకంగా బ్యాలెట్ బాక్స్ వినియోగం, సీల్స్ అమరిక, పోలింగ్ ప్రారంభానికి ముందు డెమో ఓటు ప్రక్రియ, పోలింగ్ ముగిసిన తరువాత బాక్స్‌ను సురక్షితంగా హ్యాండింగ్ ఓవర్ చేసే విధానంపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే బ్యాలెట్ పేపర్ల రకాలు, వాటి సీరియల్ నంబర్ల తనిఖీ, ఓటర్లకు బ్యాలెట్ జారీ విధానం, తప్పుగా ముద్రించిన లేదా చెల్లని బ్యాలెట్ పేపర్ల నిర్వహణ విధానాలపై పూర్తి అవగాహన కల్పించారు. పోలింగ్ స్టేషన్‌లో అనుసరించాల్సిన ప్రవర్తనా నియమాలు, ప్రాధాన్యత ఓటింగ్, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ పాటించాల్సిన నిబంధనలు, మరియు పోలీసు-ఎన్నికల బృందాలతో సమన్వయం వంటి అంశాలను కూడా వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ, చెల్లుబాటు అయ్యే మరియు చెల్లని బ్యాలెట్ల గుర్తింపు, ట్యాలీ షీట్ల తయారీ, అలాగే అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటించే విధానం పై కూడా సమగ్రంగా వివరించారు . కౌంటింగ్ పూర్తయ్యిన తర్వాత రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో ఫైనల్ ట్యాలీని ధృవీకరించి, విజేత అభ్యర్థికి అధికారికంగా ఫలిత ప్రకటన మరియు ధృవపత్రం జారీ చేసే విధానం గురించి వివరంగా సూచనలు అందించారు. పీవో లు, ఏపీవోల బాధ్యతలు, రికార్డుల నింపే విధానం, మరియు ఫారాల నిర్వహణ గురించి ప్రత్యేక శ్రద్ధ చూపించారు. చివరగా, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ బృందం అత్యంత జాగ్రత్తతో, పని చేయాలని అధికారులకు సూచించారు.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విజేత గీతం

(మొదటి పేజీ తరువాయి..)

చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యార్థుల ఈ చొరవకు వీడీసీ మద్దతు ఇవ్వడమే గాక, జాతీయ స్థాయి కార్యక్రమంలో విద్యార్థుల బృందం పాల్గొనడానికి సాయపడింది. విశ్వవిద్యాలయ నాయకత్వం నుంచి నిరంతర ప్రోత్సాహాన్ని ఈ సందర్భంగా వీడీసీ గుర్తు చేసుకుంది. తమకు వెన్నుదన్నుగా ఉంటున్న సీఎస్ఈ %డ% ఏఐఎంఎల్ విభాగాధిపతులు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, వీడీసీ డిప్యూటీ డైరెక్టర్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్-డీన్ లతో పాటు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి తదితరులకు వీడీసీ కృతజ్ఞతలు తెలియజేసింది. ఆవిష్కరణ, అనుభవపూర్వక అభ్యాసంపై వారి నిరంతర సహకారం, ఈ ప్రతిష్టాత్మక జాతీయ విజయంలో కీలక పాత్ర పోషించినట్టు వీడీసీ తెలియజేసింది.

## పంచాయతీ ఎన్నికల్లో ఓటేస్తున్నారా..? ఇది మీ కోసమే..



తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. గురువారం తొలి విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇప్పటికే ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామాల్లో ప్రజలు ఓటు వేసేందుకు గత కొద్దరోజులుగా ఎదురుచూస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేవారు ఈ విషయాలు తెలుసుకోండి తెలంగాణలో గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇప్పటికే అధికారులు పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్దం చేశారు. ఈ ఎన్నికలతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. గ్రామాల్లో పోటీపోటీగా జరుగుతున్న ఈ ఎన్నికలు హీట్ పెంచుతున్నాయి. ఈ క్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. ఇక ఎన్నికల అధికారులు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఓటర్లకు పలు కీలక సూచనలు జారీ చేశారు.ఓటర్ ఐడీ లేకపోతే ఏం చేయాలి..? పంచాయతీ ఎన్నికల్లో ఓటువేయడానికి మీ దగ్గర ఓటర్ ఐడీ లేదా ఓటర్ స్లిప్ లేకపోయినా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. జస్ట్ ఓటర్ లిస్టులో మీ పేరు ఉంటే చాలు. అందులో మీ పేరు ఉండి మీ దగ్గర ఓటర్ కార్డు, ఓటర్ స్లిప్ లేకపోయినా మీరు ఓటు వేయొచ్చు. అందుకోసం మీరు కొన్ని ధృవీకరణ పత్రాలను అధికారులకు చూపించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, బ్యాంక్ లేదా పోస్టాఫీస్ జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్‌లు, పెన్షన్ పత్రం, సర్వీస్ గుర్తింపు కార్డు, ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, ఉపాధి హామీ జాబ్ కార్డ్, యూనిక్ డిసేబిలిటీ గుర్తింపు కార్డు వంటివి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

395 స్థానాలు ఏకగ్రీవం

కాగా తొలి విడతలో భాగంగా 395 స్థానాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఇక రెండో విడత ఎన్నికలకు సంబంధించి 495 స్థానాల్లో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇప్పటివరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశారు.

# ఎన్నికల నియమావళి పై అభ్యర్థులకు అవగాహన



మద్దూర్/మేజర్ న్యూస్ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి పై మద్దూర్ దూల్మిట్ట మండల కేంద్రాలలోని మద్దూర్ తాజ్ మహల్ గార్డెన్, దూల్మిట్ట రైతు వేదికలో అధికారులు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్నికల జిల్లా అబ్జర్వర్ నిశాంతి హాజరయ్యారు. అనంతరం స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేయు విధానం ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ఎలాంటి గొడవలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు సూచించే ఎన్నికల నిబంధనలు ప్రతి అభ్యర్థి పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు సోమిశెట్టి రామ్మోహన్, వీర రాజు, తహసిల్దార్ లు ఏజీ రహీం, ప్రహీముద్దీన్, ఎస్సై షేక్ మహబూబ్, ఎం పి ఓ లు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల అబ్జర్వేర్లు మహేందర్, యాదగిరి, ఎఫ్,ఎస్,టి, టీం గ్రామాల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికల్లో ఎంపీ రఘునందనరావు ప్రచారం

## – ఆశ్చర్యంగా ఉందని ప్రజల ఆరోపణ





దుబ్బాక మేజర్ న్యూస్ : నియోజక వర్గ పరిధిలోని మిర్ దొడ్డి మండల కేంద్రం లో సర్పంచ్ బరిలోఉన్న అభ్యర్థికి ఎంపీ రఘునందనరావు ప్రచాచారం చేశారు. బి జె పి పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేయగా ఒకే అభ్యర్థికి ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజక వర్గ లో కాని ఎంపీ పరిధిలోని ఏడు నియోజక వర్గాల లో ఇదే విధంగా కొనసాగుతుందా.అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం మిర్ దొడ్డి గ్రామానికేనా అని ఆశర్యం వ్యక్తం చేస్తున్నారు. తను రావడం వల్ల ప్రజలు ఓట్లు వేస్తారా అని ప్రజలు గుసగుసలు వినిపిస్తున్నారు. ఇది ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. సర్పంచ్ ఎన్నికల్లో ఎంపీ రఘునందనరావు ప్రచాచారం చేయడం అంతా ఆవచరమా?అని గుడసలడుతున్నారు. దీనివల్ల ఎవరికి వారు ఆలోచనలో పడ్డ ప్రజలు. కేవలం గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థికి ప్రచారం చేయడం కోసం రావడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. దీనివల్ల ఎవరికి ప్రయోజనం. ఎవరికి ఆ ప్రయోజనం ఉంటుందని. ఎంపీ రఘునందనరావు ప్రచాచారం ముఖ్యమా ప్రజల అభిమానం ముఖ్యమా?అని ప్రజల తీర్పు మేరకు వేసిచూడాలి.

# అక్రమ మద్యాన్ని పట్టుకున్న పోలీసులు

మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో అక్రమంగా నిలువ చేసిన మద్యాన్ని పట్టుకున్నట్లు మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఓ అభ్యర్థి అదే గ్రామానికి చెందిన ఓ రైతు పత్తి చేనులో సుమారు 95వేల విలువ చేసే పది కాటన్ల ఇంపీరియల్ బ్లూ అనే మద్యం బాటిల్లు అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. దీంతో సదరు అభ్యర్థి మరో ఇద్దరితో పాటు ఎక్కువ మొత్తంలో మద్యం అమ్మిన దూల్మెట్ట మద్యం షాపు ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి వద్దనుండి ఒక బైక్ రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

# పెద్ద శంకరంపేట పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాతా

## - సర్పంచ్ అభ్యర్థి ఆసూరి చంద్ర మురళి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట పట్టణాన్ని సర్వాంగ సుందరంగ తీర్చి దిద్దుతానని అందరూ ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆసూరి చంద్ర మురళి అన్నారు మంగళవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడారు గ్రామంలో మురికి కాలువల పరిస్థితి అధ్వానంగా తయారైందని వెంటనే వాటి మరమ్మతులకు చర్యలు తీసుకుంటానన్నారు ఈ చిన్న వర్షం వచ్చినా రహదారులు నీటితో నిండిపోతున్నాయని దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాను అన్నారు అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటి పరిష్కారానికి తీవ్రంగా శ్రమిస్తానన్నారు పేదరికంలో ఉన్న కుటుంబాలను ఆదుకొని వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు గ్రామంలో చదువుకొని నిరుద్యోగులుగా మిగిలిపోయిన వారికి ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేస్తానన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు అందేలా తన వంతు సహకారం అందిస్తానన్నారు కులమతాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం పాటుపడతానన్నారు కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని నేను అలాంటి వ్యక్తిని కాదని ప్రజలకు సేవ చేయాలనే కోరికతో రాజకీయాలకు వచ్చానని తెలిపారు స్థానిక ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్నానని తనను ఆదరించాలన్నారు అన్ని వర్గాల ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

# తూప్రాన్ లో గుర్తుతెలియని యువకుడు వ్యక్తి హత్య





తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగారెడ్డిపేట బస్ షెల్టర్ లో సుమారు 35యేళ్ల వయసుకలిగిన గుర్తుతెలియని యాచకుడు హత్యకు గురయ్యాడు. హత్యచేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.రోడ్లవెంట చిత్తు కాగితాలు ఏరుకునే యాచకున్ని (బిచ్చగాడు) మరో యాచకుడు కోపంతో అతడి చేతులు కాళ్లు తాళ్లతో కట్టేసీ తలపై కర్రతో కొట్టి,మెడకు ఉరేసి హత్య చేసినట్లు తెలిసింది. హైవే పక్కనే ఉన్న లింగారెడ్డిపేట బస్ షెల్టర్ లో తలదాచుకుంటున్న ఇద్దరు యాచకుల మధ్య ఏర్పడిన తగదనే ఈ హత్య కు దారితీసినట్లు తెలుస్తోంది. బస్ షెల్టర్ లో తలదాచుకుంటున్న గుర్తు తెలియని యాచకుడు అక్కడే ఉంటున్న కామారెడ్డి జిల్లా ధర్మారావుపేట కు చెందిన ర్యాపని హనుమంతు అనే మరో యాచకుడికి చెట్టకాగితలను ఎరుకోవడానికి పోటీకోస్తున్నాడని,తాను ఏరిన కాగితాలను దొంగిలిస్తున్నాడని,తాను పడుకునే చోట పడుకొని గారక పెడుతున్నాడనే కారణాలతో హనుమంతు మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని తాళ్లతో బంధించి హత్య చేసినట్లు పోలీసులముందు నేరాన్ని ఒప్పుకున్నాడు. రాత్రి సమయంలో గస్తీ డ్యూటీ చేస్తున్న మనోహరాబాద్ బ్లూ కోల్ట్ పోలీసులు గమనించి హత్య చేసిన హనుమంతును అదుపులోకి తీసుకొని తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. దీనిపై విచారణ జరిపి దర్యాప్తు జరుపుతున్నట్లు తూప్రాన్ ఎస్ ఐ శివానందం తెలిపారు

# నేటి సర్పంచ్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## – మెదక్ ఆర్డిఓ రమాదేవి






రేగోడు మేజర్ న్యూస్: నేడు గురువారం జరగబోయే సర్పంచ్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మెదక్ ఆర్డిఓ రమాదేవి రేగోడులో బుధవారం తెలిపారు.ఆమె మాట్లాడుతూ రేగోడు మండలంలో 18 గ్రామపంచాయతీలకు208 పోలింగ్ కేంద్రాలు,182 పిఓలు,4 జోనల్ ఆఫీసర్స్,4రూట్ ఆఫీసర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా రేగోడు,గజ్వాడా,లింగంపల్లి, సిందోల్ గ్రామాలను గుర్తించడం జరిగిందని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు సామాగ్రి పంపించడం జరిగిందని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆర్డిఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ విజయలక్ష్మి, ఎంపీడీవో సీతారావమ్మ,తహసిల్దార్ దత్త రెడ్డి,గిర్దవర్ శరణప్ప, తదితరులు పాల్గొన్నారు

# కుకునూరుపల్లి,ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా....

## ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని ఆశీర్వదించండి....

## బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మల్లం కనకవ్వ ఐలయ్య. ...



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మల్లం కనకవ్వ ఐలయ్య అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం,యువత భవిష్యత్తు,ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమైనవి. గ్రామంలో ఉన్న సమస్యలను దగ్గరగా చూసి, గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వాటికి శాశ్వతమైన పరిష్కారాలు చూపడానికి నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నాను.మన గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి అత్యంత ముఖ్యమని నేను నమ్ముతున్నాను.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్గా ఉన్నప్పుడు పాఠశాల కు టీవీ 100 చైర్లు ప్రతి ఏటా క్రీడా సామాగ్రి బహుమతుల ప్రధానోత్సవం. పాఠశాల మౌలిక వసతులు,నా వంతు సహాయ సహకారాలు అందించాను ప్రతి ఇంటికి తాగునీరు నిరంతరాయంగా అందాలి, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా వీధులు వెలుగులతో నిండాలి,ఇవన్నీ గ్రామ అభివృద్ధికి పునాది ఆయన పేర్కొన్నారు.యువతకు నైపుణ్యాలు, అవకాశాలు అవసరం. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలి. వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, ఆదరణ తప్పనిసరి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నేరుగా అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా పారదర్శక పాలనను అందిస్తాను . గ్రామం మొత్తం శుభ్రత,శాంతి,సౌహార్దతతో నిండిపోయేలా ప్రతి చర్య తీసుకోవడానికి నేను కట్టుబడి ఉన్నాను.కుకునూరుపల్లి గ్రామం అభివృద్ధి పంథాలో ముందడుగు వేయాలంటే ప్రజల సహకారం,విశ్వాసం, ఆశీర్వాదం చాలా అవసరం. నా సేవను అంగీకరించి నాకు మద్దతు ఇస్తే, ఈ గ్రామాన్ని ప్రతి ఒక్కరు గర్వపడే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా శక్తి, సమయం, కృషి అంతా వెచ్చిస్తాను.మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనందరం కలిసి కుకునూరుపల్లి గ్రామన్ని అభివృద్ధి కొత్త దిశను ఇవ్వగలం. మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి అవసరం అదే నా సంకల్పం అని అన్నారు. మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మల్లం కనకవ్వ ఐలయ్యను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# కాంగ్రెస్ కు షాక్...!

**బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు**

**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకనే పార్టీలో చేరుతుండ్రు..**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్**



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని డప్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన 20మంది కాగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన శ్రీకాంత్ యాదవ్, సిహెచ్ రజినీకాంత్, బస్వరాజ్ ముదిరాజ్, రవి యాదవ్, దత్తు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, గోపాల్ రెడ్డి, సుభాష్ తదితరులకు గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్టాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలపై విరక్తి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్లో చేరుతున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యపడుతుందని వెల్లడించారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు దారులు పెద్ద సంఖ్యలో విజయకేతనం ఎగరవేస్తారని అన్నారు. అందుకు బీఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరువు కోసం పన్నిన కుట్ర... యువకుడిని దారుణంగా హతమార్చిన ఘటన...

**ప్రేమ వ్యవహారంపై యువకుడిని కొట్టి చంపిన ఘటన...**

**ప్రేమ వ్యవహారం ముదిరి యువకుడి హత్య... పోలీసుల దర్యాప్తు వేగం...**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లాఅమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సృజన లక్ష్మీ నగర్ లో బుధవారం ప్రేమ సంబంధం పై వివాదం, బీటెక్ స్టూడెంట్ శ్రావణ్ సాయి అనే యువకుడిని దారుణంగా కొట్టి చంపిన గుర్తుతెలియని వ్యక్తులు, ఓ అమ్మాయిని ప్రేమించాడు పదవ తరగతి చదువుకునే సమయంలో జ్యోతి శ్రావణ సాయి తో ప్రేమలో పడింది. ఆ తర్వాత ఇద్దరూ కూడా వేరు వేరు చోట్ల చదువుకుంటున్న వారి ఇరువురి మధ్య ప్రేమ కొనసాగింది. జ్యోతి శ్రావణ సాయి తల్లిదండ్రులు చిన్ననాటినే కాలం చేయడంతో నానమ్మ వద్ద ఉంటున్నాడు.అది ఇష్టం లేని యువతీ తల్లిదండ్రులు అతడిని హాస్టల్ నుంచి బయటకు తీసుకువెళ్లారు అనంతరం సాయిపై విచక్షణ రహితంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు కలిసి ఆసుపత్రికి తరలించారు కానీ అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ప్రేమ పేరుతో యువకుని దారుణ హత్య ప్రాంతంలో సంచలనం, ప్రేమించిన పాపానికి యువకుడ్ని లక్ష్యంగా చేసుకొని దాడికి పాల్పడ్డ గుర్తు తెలియని దుండగులు, ప్రేమ వ్యవహారం కుటుంబ సభ్యులకు నచ్చకపోవడంతో పగ దాడికి దిగిన గుర్తుతెలియని వ్యక్తులు, ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూసు టీం తో పరిశీలన జరుపుతున్నారు. ప్రేమను అరికట్టేందుకు హత్యకు పాల్పడటం పట్ల స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన అమీన్ పూర్ పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు పటాన్ చేరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాభివృద్ధికి తోడ్పడుతా

**రాయికోడ్,సూర్య మేజర్ న్యూస్**




స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని శంషోద్దిన్ పూర్ గ్రామంలో టిఆర్ఎస్ ప్రచారం జోరు సందర్భంగా టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రోల్ల నరేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ సహకారంతో మరియు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులే సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపిస్తాయన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీ లు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అందుకు తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి తీర్చిదిద్దుతానన్నారు. అందుకు బీఆర్ఎస్ తరుపున తాను పోటీలో ఉన్నానని, తనకు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎర్రోల్ల నరేష్ కుమార్ కోరారు.

# ఆదరించి దీవించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి సర్పంచ్ అభ్యర్థి బేగరి మచ్చేందర్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్



దౌల్తాబాద్ గ్రామ ప్రజలకు నమస్కారం ఎన్నికల్లో గెలుపొందినంక గ్రామంలో చేయవలసిన సేవలు మేనిఫెస్టో నేనూ బేగరి మచ్చేందర్ గతంలో మన గ్రామ అభివృద్ధి జరిగిన విధానం చూసారు నాకు ఒక్కసారి అవకాశం ఇస్తేగ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథలో నడపడానికి కృషి చేస్తాను ప్రతినెలా గ్రామానికి వచ్చిన నిధుల లెక్క చెప్పి ఏ పని చేయాలో గ్రామ వార్డు సభ్యుల సహకారం తో పని చేస్తాను.గ్రామం లో అందరు ప్రశాంతంగా ఉండేలా కృషి చేస్తాను గ్రామంలో ఉన్న యువకుల సలహాలు సూచనలు తప్పకుండ పాటిస్తా మంచి కోసం కఠినమైన నిర్ణయాలు సైతం తీసుకుంటా గ్రామంలో సహజ మరణం సంబవించిన వారి ఇంటికీ నా సొంతంగా 5000 రూపాయలు వారి ఇంటి ఖర్చు లకు కీ ఇవ్వడం జరుగుతుంది ప్రతి గల్లీ లలో లో సోలార్ సీసీ కెమెరాలు ఉండేలా కృషి చేస్తా మనగ్రామం లో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు పంచాయితి తరుపున అందజేస్తాను ప్రభుత్వం పాఠశాల మీద ప్రతేకంగా శ్రద్ధ తీసుకొని మన గ్రామానికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా కృషి చేస్తాను యూత్ పిల్లల కోసం లైబ్రరీ పెట్టడానికి కృషి చేస్తాను ప్రతి వార్డు లో డ్రైనేజీ వ్యవస్థ ఉండేలా కృషి చేస్తాను24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాను కుల, మత, వర్గ బేధాలు లేకుండా అందరిలో ఒకడిలా ఉంటూ అందరి సలహాలు తీసుకుంటాను గ్రామం పరిశుభ్రంగా ఉండేలా కృషి చేస్తాను అవసరం అయినా వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తాను ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకం అందరికి వచ్చేలా చూస్తా గ్రామానికి సరఫరాఅయ్యే మంచి నీటి ట్యాంక్ నీ ప్రతి నెల శుభ్రంగా చేయిస్తా అందరు ఈ సారీ అవకాశం ఇస్తే గ్రామాన్ని ప్రగతి పథం లో నిలుపుతాను అందుకని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కత్తెర గుర్తుకు ఓటేద్దాం గ్రామాన్ని. ప్రగతి పథం లో నిలుపుదాం గ్రామం అభివృద్ధి లో భాగం అవ్వండి మీ మచ్చేందర్ సర్పంచ్ అభ్యర్థి దౌల్తాబాద్జి

# అశీర్వాదించండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.సర్పంచ్ అభ్యర్థి మినుపూరి శ్రీశైలం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని రాయిపల్లి గ్రామ పంచాయతీ రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్ మరియు గ్రామ ప్రజలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మిను పూరి శ్రీశైలం గ్రామంలో ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి ఉంచి మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలు విడతల వారిగా పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మినుపూరి శ్రీశైలం అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు రాయిపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అన్ని విధాలుగా మురికి కాల్వలు సీసీ రోడ్లు గ్రామానికి అవసరమైన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం అయ్యాయని, గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి మీ యొక్క అమూల్యమైన కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు. ఈయొక్క కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## జోరుగా సర్పంచ్ రాజా గౌడ్ ప్రచారం:

(మొదటి పేజీ తరువాయి..)

కొల్చారం మండల హెడ్ క్వార్టర్ గ్రామమైన కొల్చారంలో బి పార్టీ నుండి కరెంట్ రాజా గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుండి దేవన్న గారి శేఖర్ బిజెపి పార్టీ అభ్యర్థి రాజేందర్ గౌడ్ ఇండిపెండెంట్ అభ్యర్థి కృష్ణ గౌడ్ బరిలో ఉండగా బుధవారం బి ఆర్ఎస్ అభ్యర్థి కొల్చారం వార్డల్లో తిరుగుతూ ప్రచారాన్ని జోరుగా సాగించారు ఇంతకుముందు సర్పంచిగా ఉమా రాజా గౌడ్ చేసి మళ్లీ బి ఆర్ఎస్ పార్టీ నుండి రాజా గౌడ్ బరిలోకి దిగారు కొల్చారం గ్రామంలో ఇంతకుముందు చేసినటువంటి డెవలప్మెంట్లో తెలియజేస్తూ మళ్లీ సర్పంచ్ గా ఆశీర్వదిస్తే కొల్చారం గ్రామాన్ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకు వెళ్తూ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అండదండలతో కొల్చారం గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి కొల్చారం మండలం లోని అన్నింటికంటే మంచి పేరు తెచ్చేట్టు బలంగా ప్రయత్నం చేసి కొల్చారం గ్రామం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కొల్చారం గ్రామ అభివృద్ధికి తోడు తోడు పడతానని ఓటర్లకు తెలియజేస్తూ ప్రచారాన్ని సాగించారు ప్రచారం లో భాగంగా ప్రజలు అభ్యర్థి అయినటువంటి రాజా గౌడ్ కి అంగీకారాన్ని తెలియజేశారు వాడ వాడల్లో తిరుగుతూ ప్రచారాన్ని జోలందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చెన్నయ్య చిన్న రాములు టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ వనమాల శ్రీధర్ ముత్యం అనిల్ కుమార్ భద్ర ప్రవీణ్ ముత్యం ప్రవీణ్ కుమార్ అరికెల నాగయ్య పాండుర వెంకటేశం శ్రీను మనోహర్ గ్యాస్ అంజనిపుత్ర కృష్ణ కొల్చారం గ్రామ వివిధ వార్డ్ నెంబర్లుప్రచారంలో పాల్గొని విజయవంతం చేశారు

# దీవించడం గ్రామం అభివృద్ధి చేస్తా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని పింపుడ్ పల్లి గ్రామ ప్రజలు దీవించి ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నారాయణ రావు కోరారు అందుబాటులో ఉండి గ్రామంలో ఉన్న సమస్యలన్నీ విడుతల వారిగా పరిష్కరించి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అని తెలిపారు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో గ్రామ ప్రజ లు బిజీబిజీగా గడుపు తున్నారు పోటా పోటీగా నువ్వా నేనా అంటూ తమ గుర్తుకు ఓటు వేయాలంటు గడప గడపకు ఓటర్లను ఆకర్షిస్తున్నారు. మండలంలోని పింపుడ్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటిస్తున్న బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి నారాయణ రావు గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తమకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు గ్రామంలో అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా అని తెలిపారు వార్డు మెంబర్లుగా పోటీచేస్తున్న వారికి కేటాయించిన గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారిస్తానని తెలిపారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



సంగారెడ్డి మేజర్ న్యూస్

సంగారెడ్డి పట్టణంలోని బ్యాంకు కాలనీ ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. పోలీస్ సంతోష్‌కుమార్ తన స్వగృహంలో భక్తి పరవశంతో అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి సంతోష్‌కుమార్ ఈ వేడుకను భక్తి నిష్ఠలతో జరపగా, అయ్యప్ప స్వామి అలంకరణ, దీపారాధన వాతావరణాన్ని మరింత పావనంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు సహా పలువురు భక్తులు హాజరయ్యారు. అయ్యప్ప సన్నిధి నాదంతో, స్వామి శరణం అయ్యప్ప జపంతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మిక భక్తిరసంతో నిండిపోయింది. కార్యక్రమం అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు.

# సహకార కేంద్ర బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

సంగారెడ్డి మేజర్ న్యూస్




సహకార కేంద్ర బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో శివశ్రీ సులగంటి సిద్దేశ్వర్‌ను ఎన్ ఏ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయణ్ని సంఘ సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సిద్దేశ్వర్ కు బాధ్యతలకు ఎంపిక చేసిన రాష్ట్ర ఎన్ ఎ సి అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ మేడానికి అసోసియేషన్ తరఫున అభినందనలు తెలియజేశారు. కొత్త బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని సిద్దేశ్వర్ సమావేశంలో తెలిపారు.

# దేవరుప్పుల కుమార్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పుల కుమార్ పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం దేవరుప్పుల కుమార్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం , దేవరుప్పుల బాలకృష్ణ , దేవరుప్పుల విజయ్ కుమార్, గడ్డమీద సత్యనారాయణ,మనోజ్ యాదవ్, కనకటి మల్లేష్ గౌడ్, తందు అంజయ్య గౌడ్, దేవేందర్, కొంద హంశారామ్ , ఉప్పు శేఖర్, ఆర్టీసీ రాములు, పయ్యావుల సత్తయ్య, ఎరుకల అంజయ్య గౌడ్, నక్క రమేష్ ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపం చెంది చనిపోవాలనుకున్న యువకుడిని కాపాడిన చిలకలగూడా పోలీసులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఇతని పేరు మధు మెట్టుగూడలో ఉంటాడు. ఇతను సూసైడ్ చేసుకుంటానని చేసుకున్న ఫోటో సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో వాళ్లు గమనించి అతని లొకేషన్ ఫోన్ నెంబర్ వెంటనే కార 2 చిలకలగూడకు పంపించగా వెంటనే, లొకేషన్‌కు వెళ్లి అతని రక్షించిన పోలీసులు. ప్రేమించిన అమ్మాయి వేరే వ్యక్తితో పెళ్లయినందుకు మనస్థాపంతో చనిపోవాలని అనుకున్నాడు. కార్ 2 సిబ్బది అయిన కానిస్టేబుల్ సైదులు దీపక్ కుమార్ సకాలంలో వెళ్లి అతని రక్షించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి బంధువులకు అప్పగించడం జరిగింది. ఈ సంఘటన సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారు, పోలీస్ స్టేషన్ సిబ్బంది సీఐ అనుదీప్, సెక్టార్ అడ్మిన్ ఎస్సై రవికుమార్ అభినందనలు తెలిపారు.

# అన్నదాన భవనం అభివృద్ధి పనులు ప్రారంభం

## మాల ధారణ స్వాములకు అసౌకర్యం కలగకూడదన్నదే మా సంకల్పం
## – ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయంలో గల అన్నదాన సత్రం భవనం అభివృద్ధి పనులను పలు అయ్యప్ప దీక్ష ధారణ వారితో కలిసి ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం నిత్యం వందల సంఖ్యలో దీక్ష ధారణ స్వాములకు అన్న ప్రసాదం అందజేయాలంటే ప్రస్థుతం ఉన్న భవనం సరిపోక కొంత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇందులో భాగంగా అన్నదాన సత్రం భవనంలో మొదటి అంతస్తు నిర్మించి అయ్యప్ప, భవాని దీక్షలు స్వీకరిస్తున్న వారికి మరికొంత సౌకర్యం కల్పించాలని ఆలయ కమిటీ ఈ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని పేర్కొంటు భక్తులకు, దీక్షలు తీసుకుంటున్న స్వాములకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్న సంకల్పముతో చేపడుతున్న ఆలయ అభివృద్ధి పనులకు దాతలు తమ సహకారం అంధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ , కాశి రావు, విజయ్, సత్యనారాయణ, తివారి, నాగరాజు, సోమేష్ , సంజీవ రెడ్డి,.బెల్లం కొండ సురేష్ , లోధ రాజు, పూజారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో బడ్జెట్ స్కూల్ స్పోర్ట్స్ మానియా -2025 ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి స్టేడియంలో శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్పోర్ట్స్ మానియా %-% 2025" కార్యక్రమానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ఎంఈఓ వెంకటయ్య లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ టగ్ ఆఫ్ వార్, త్రోబాల్, ఖోఖో, క్రికెట్, రన్నింగ్ వంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు.పిల్లల సమగ్రాభివృద్ధికి క్రీడల ప్రాముఖ్యత అపారమైంది, చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, స్పోర్ట్స్ మానియా%-%2025 చీఫ్ అడ్వైసర్ లయన్ డా. వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు పవన్ కుమార్, సెక్రటరీ పి. త్రిమూర్తులు, కోశాధికారి సలీం, కన్వీనర్ ఎన్.ఎస్.రావు, కో-కన్వీనర్ నరేంద్ర బాబు, %ు=ాజుహీూ% స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ ఎన్. రెడ్డి, సెక్రటరీ అనిల్ కుమార్, రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీహెచ్‌ఈఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.కవిత అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ,గచ్చిబౌలి నుండి రాజనీతి శాస్త్ర విభాగం ఆచార్యులు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కులు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడిక పై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకొని మానవ హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుంది. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 1948 డిసెంబర్ 10వ తేదీన 423(%×%) మానవ హక్కులపై తీర్మానానికి ఆమోదం తెలిపింది. అప్పటినుండి ప్రపంచ దేశాలన్నీ డిసెంబరు 10 నాడు మానవ హక్కుల దినోత్సవాన్ని పాటించడం ఆనవాయితీగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య సోమరాజు ఎస్.వి యూనివర్సిటీ తిరుపతి, అధ్యాపకులు మహమ్మద్ యూనస్, సయ్యద్ మక్సూద్, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, జనార్ధన్, పాలం శ్రీను, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


# శైలజా పాటల విభావరి!!




ఆర్.శైలజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోవింద్ మల్టీ టాలెంట్ ఆర్ట్స్ సినీ సంగీత విభావరి నిర్వహించారు.త్యాగరాయ గానసభలో ఘంటసాల 103 వ జయంతి 3 రోజులపాటు నిర్వహిం చారు.టీ. గోవింద రావు ఈ వేడుకను సమన్వయము చేశారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# మియాపూర్ పిఏ నగర్‌లో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

## ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని పిఏ నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, కర్తవ్యాన్ని ధర్మబద్ధంగా చేయాలని తెలిపేదే అయ్యప్ప తత్వం అని, మనలోని దుర్గుణాలను విడిచిపెట్టి సన్మార్గం వైపు నడిపించేదే అయ్యప్ప దీక్ష అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు రామచంద్ర, యశ్వంత్, రాహుల్ తో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీ పారిశ్రామిక పెట్టుబడి సుమధుర గ్రూప్‌తో రూ.600 కోట్ల ఒప్పందం



ఖైరతాబాద్ మేజర న్యూస్ : తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. దక్షిణ భారతదేశంలో పేరొందిన రియల్ ఎస్టేట్ డెవలపర్ సుమధుర గ్రూప్, భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం కింద వచ్చే రెండేళ్లలో రూ.600 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో 100 ఎకరాల విస్తీర్ణంలో గ్రేడ్ ఏ ఇండస్ట్రియల్ అండ్ వేర్‌హౌసింగ్ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్ట్ అనుగుణంగా ఉండడం విశేషం. ఈ పార్క్‌ను గ్లోబల్ తయారీ సంస్థల అవసరాలకు తగ్గట్టు అత్యాధునిక మౌలిక వసతులతో రూపొందించనున్నారు. ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఫార్మాస్యూటికల్, ఈ-కామర్స్ వంటి రంగాలకు ప్లగ్-అండ్-ప్లే యూనిట్లు, స్కేలబుల్ మాన్యుఫాక్చరింగ్ బ్లాక్స్, ప్రత్యేక లాజిస్టిక్స్ జోన్లు అందుబాటులోకి రానున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరిస్తూ పర్యావరణ అనుకూలత, ఆపరేషనల్ సామర్థ్యం, యుటిలిటీ రెడినెస్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా తదుపరి రెండేళ్లలో సుమారు 8,000 ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అంచనా. ఈ సందర్భంగా సుమధుర గ్రూప్ వైస్ ఛైర్మన్ రామారావు కలకుంట్ల మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి మౌలిక వసతులే స్థిర పారిశ్రామిక మార్పుకు పునాదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రగతిశీల విధానాలకు అనుగుణంగా ఈ పెట్టుబడి ఉన్నత విలువ గల పరిశ్రమలను ఆకర్షించి, వేలాది ఉద్యోగాలతో పాటు ఆర్థిక వృద్ధికి బలమైన దోహదం చేస్తుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చాలన్న రాష్ట్ర లక్ష్యానికి తమ ప్రాజెక్ట్ నేరుగా తోడ్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. సుమధుర గ్రూప్ వైస్-ప్రెసిడెంట్ (ఇండస్ట్రియల్ అండ్ వేర్‌హౌసింగ్) వంశీ కారంగుల మాట్లాడుతూ, గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్‌కు తెలంగాణ ప్రాధాన్య గమ్యస్థానంగా ఎదుగుతున్న పరిస్థితుల్లో ఈ ఎంవోయూ తమకు కీలక అవకాశమన్నారు. రాష్ట్రంలో ఉన్న బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్, కేంద్ర అనుసంధానాలు, కార్గో మౌలిక వసతులు పెట్టుబడిదారులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉన్నత విలువ గల ఉద్యోగాల సృష్టి మరింత వేగం పుంజుకోనుండగా, ప్రపంచ స్థాయి పారిశ్రామిక మరియు లాజిస్టిక్స్ హబ్‌గా తెలంగాణ ఎదగాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత దగ్గరవుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## హైదరాబాద్ మరో మెగా క్రీడా సంబరానికి సిద్ధం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరం మరో ప్రతిష్ఠాత్మక జాతీయ క్రీడా ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. 48 సంవత్సరాల విరామం తర్వాత 45వ ఎన్ టి పి సి సీనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్%-%2025 ఈ నెల 11 నుంచి 18 వరకు బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ఆర్చరీ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ పోటీలు హైదరాబాద్ క్రీడా ఖ్యాతిని మరోసారి చాటనున్నాయి. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టి. రాజు, ప్రధాన కార్యదర్శి పి. అరవింద్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇంత భారీ స్థాయి జాతీయ ఆర్చరీ పోటీలు హైదరాబాద్‌లో జరగడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఒలింపిక్ పతకాల దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న కృషిలో ఆర్చరీ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 43 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మొత్తం 971 మంది పురుషులు, మహిళా ఆర్చర్లు పాల్గొననున్నారు. రీకర్వ్, కంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీపడటం ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. విలేకరుల సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అశ్విన్‌రావ్, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పుట్టా శంకరయ్య, కాంపిటీషన్ డైరెక్టర్ పైయా బి. వార్ నోంగబ్రీ, జ్యూరీ సభ్యుడు డాక్టర్ జోరీస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఛాంపియన్‌షిప్ మాత్రమే కాకుండా భారత ఆర్చరీ చరిత్రలో ఓ మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. కొత్త ప్రతిభను వెలికితీయడం, గ్రామీణ-గిరిజన యువతను ప్రోత్సహించడం, 2028 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకొని శక్తివంతమైన భారత జట్టును నిర్మించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ప్రాచీన యోధ సంప్రదాయాల నుంచే పుట్టిన భారత ఆర్చరీ, 1973లో ఢిల్లీలో తొలి సీనియర్ నేషనల్స్‌తో ఆధునిక క్రీడారూపం దాల్చింది. 1980ల తర్వాత భారత ఆర్చర్లు అంతర్జాతీయ వేదికలపై సత్తాచాటుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారు. 2028 ఒలింపిక్స్‌లో కంపౌండ్ ఆర్చరీ చేరికతో భారత క్రీడాకారులకు కొత్త అవకాశాలు మెండుగా లభించనున్నాయి. లింబా రామ్, దోలా బెనర్జీ, దీపికా కుమారి, తరుణ్‌దీప్ రాయ్ లాంటి లెజెండ్స్ అందించిన గౌరవాన్ని కొనసాగిస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ఒలింపియన్లు బొమ్మదేవర ధీరజ్, వి. ప్రణీతతో పాటు ప్రపంచ స్థాయి ఛాంపియన్లు జ్యోతి సురేఖ లాంటి క్రీడాకారులు దేశానికి కీర్తి తెచ్చారు. ఖమ్మం జిల్లాను కేంద్రంగా చేసుకుని ఎన్నో అంతర్జాతీయ స్థాయి ఆర్చర్లు వెలుగులోకి రావడం ఈ క్రీడకు రాష్ట్రంలో ఉన్న బలమైన పునాదిని ప్రతిబింబిస్తోంది. మొత్తంగా, హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ క్రీడాభిమానులకు కన్నుల పండుగగా మారడమే కాకుండా, భారత ఆర్చరీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయనుందని క్రీడావర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## హయత్ నగర్ డిగ్రీ కళాశాలలో "అంతర్జాతీయ మానవ హక్కులపై అవగాహన సదస్సు"

హయత్? నగర్?, మేజర్? న్యూస్? - అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హాయత్ నగర్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "మానవ హక్కుల పై అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ మానవ హక్కులు అనేవి మానవ మనుగడకు ప్రాథమిక అవసరాలు అని కానీ అవి నేడు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నందున, ముఖ్యంగా విద్యార్థులు మానవ హక్కులపై అవగాహన పెంచుకొని తమ హక్కులతో పాటుగా ఇతరుల హక్కులు, బాధ్యతలను గుర్తుగ్గేలని పిలుపునిచ్చారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ వి. నాగరాజ్ యాదవ్ ముఖ్య వక్తగా మాట్లాడుతూ మానవ ప్రపంచంలో మానవ హక్కుల మునగడ ప్రశ్నార్థకంగా మారింది. కావున విద్యార్థులు తమ తమ ఆరోగ్యం, ఆహారం, గృహ సదుపాయాలతో పాటుగా జ్ఞానంను అందించే చదువును కూడా మానవ హక్కుగా చేర్చాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీపతి నాయుడు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ మధు ధర్మపురి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహ, ఉష కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, గార్లు మాట్లాడుతూ మానవ హక్కుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత , కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది,డాక్టర్ నరసింహ, డాక్టర్ శేఖర్, డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ మల్లేష్ గౌడ్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చంద్రమోహన్, అథితి అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## సి.సి.ఎస్.ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌ను కలిసి ఘనంగా సత్కరించిన విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విశ్వ బ్రాహ్మణ,విశ్వ కర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్‌మోహన్,సీనియర్ అడ్వకేట్ వేణుగోపాల కృష్ణలు బుధవారం సాయంత్రం బషీర్‌బాగ్‌లోని పాత నగర పోలీస్ కమీషనరేట్‌లోని సి.సి.ఎస్. సాహితీ ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌ను ప్రత్యేకంగాకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర పుస్తకాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ విధి నిర్వహణలో తనకు అప్పగించిన విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలనుంచి ప్రత్యేక ఆదరణను పొందుతారని,అదేవిధంగా స్నేహ బంధంలోకూడా ఏమాత్రం తేడా లేకుండా స్నేహబంధానికి పెద్దపీటం వేసి గౌరవించడం ఆయనలోనున్న ప్రత్యేకతలన్నారు. ఆపదలోనున్న వారికి ఏప్పటికి అపద్భంధువుగా నిలిచి,వారి కష్టాలను తొలగించేంచి మానవత్వాన్ని చాటిచెబుతుంటారని వారు కొనియాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం,మంచి తనానికి మారుపేరుగా నిలిచి,తనవద్దకు వచ్చిన ఆత్మీయులు,స్నేహితులు,బంధు,మిత్రులను ఎంతో ఆప్యాయతగా పలకరించి, వారి ఆదరణను చూరగొంటున్న గొప్ప మానవతావాది కె.ఎం. కిరణ్‌కుమార్ అని వారు ప్రశంసల వర్షం కురిపించారు. కె.ఎం. కిరణ్‌కుమార్‌ను అభిమానించే ఆత్మీయులు,స్నేహితులు దేశ వ్యాప్తంగానేగాకుండా పలు దేశాల్లోసైతం ఆయనను అభిమానించే ఆత్మీయులు,ఆప్త మిత్రులనుంచి ఎంతో ఆదరణను చూరగొంటున్న ఘనత కె.ఎం. కిరణ్‌కుమార్‌కే దక్కిందన్నారు.

## టాటా హిటాచీ 'రిలైబుల్ ఆరెంజ్' శక్తి ఆవిష్కరణ




జూబ్లిహిల్స్, మేజర్ న్యూస్: భారత్‌లో ప్రముఖ నిర్మాణ యంత్రాల తయారీదారులలో ఒకరైన టాటా హిటాచీ, సౌత్ ఏషియాలో అత్యంత పెద్ద కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఎగ్జిబిషన్ అయిన ఎక్స్కాన్ 2025లో, "రిలైబుల్ ఆరెంజ్" థీమ్‌తో తన ప్యావిలియన్‌ను అధికారికంగా ప్రారంభించింది.హిటాచీ కన్‌స్ట్రక్షన్ మెషినరీ, జపాన్‌కు చెందిన రెప్రెజెంటేటివ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సి ఓ ఓ మసపుమి సెంజాకి ఎక్స్కాన్ 2025లో టాటా హిటాచీ ప్యావిలియన్‌ను ప్రారంభించారు. ఆయన హాజరు, భారత మౌలిక సదుపాయాల వృద్ధి కథపై పునరంకితభావాన్ని సూచించడమే కాకుండా, 4 దశాబ్దాలకు పైగా టాటా హిటాచీకి హెచ్ సి ఏం అందిస్తున్న మద్దతును కూడా గుర్తుచేసింది. అలాగే భారతదేశం, హిటాచీ కన్‌స్ట్రక్షన్ మెషినరీ జపాన్ గ్లోబల్ గ్రోత్ స్ట్రాటజీలో కీలక పాత్రను పోషిస్తున్నదని కూడా ఇది సూచించింది. టాటా హిటాచీ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సింగ్ మాట్లాడుతూ,"మా కస్టమర్-సెంట్రిక్ తత్వం, మా సిబ్బంది, మా ప్రక్రియలు 60ఏళ్లకు పైగా ప్రయాణంలో మాకు బలమయ్యాయి. ఇవే భారతదేశంలో అతిపెద్ద కస్టమర్-ఫేసింగ్ నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని నిర్మించడానికి మాకు సహాయపడ్డాయి." అని చెప్పారు. ఎక్స్కాన్ 2025లో పాల్గొనడం గురించి సింగ్ మాట్లాడుతూ

"ఎక్స్కాన్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ పరిశ్రమకు అత్యంత ముఖ్యమైన వేదికగా నిలిచింది. ఈసారి 'రిలైబుల్ ఆరెంజ్' థీమ్‌తో మా విస్తరించిన పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించడం పట్ల మేము గర్వపడుతున్నాము. ఎక్స్కాన్ 2025లో టాటా హిటాచీ పాల్గొనడం, కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ పరిశ్రమ భవిష్యత్‌ను ఆవిష్కరించే దిశగాుఆవిష్కరణ, సస్టైనబిలిటీ, విశ్వసనీయత, కస్టమర్-సెంట్రిక్ తత్వాలతో కూడిన తమ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## డీలిమిటేషన్‌తో హైదరాబాద్ మరింత రైజింగ్ -దేవరింటి మస్తాన్‌రెడ్డి

అల్లాపూర్,మేజర్‌న్యూస్ః గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌ను 300 డివిజన్లకు విస్తరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కూకట్‌పల్లి నియోజకవర్గం గాయత్రినగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని 15 డివిజన్లు చేయడంతో,టి.పి.సి.సి. ఉపాధ్యక్షులు బండి రమేష్ గారి సారథ్యంలో మరింత వేగంగా అభివృద్ధి జరుగుతుందని, గతంతో ఇష్టానురీతిగా చేసిన వార్డులతో పాలన ఎంతో అధ్వాన్నంగా సాగిందన్నారు. అల్లాపూర్ డివిజన్‌ను రెండుగా చేసి,గాయత్రినగర్ డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేసినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తంచేశారు. బండి రమేష్ నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, గాయత్రినగర్ డివిజన్‌లోకూడ మూడు రంగుల జెండా ఏగురవేయడం ఖాయమని మస్తాన్‌రెడ్డి ధీమాను వ్యక్తంచేశారు.



# రాయిపల్లి (డి) ,ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..!

## ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని ఆశీర్వదించండి..! కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంగారం సంజీవరెడ్డి





**జహీరాబాద్, మేజర్ న్యూస్..**

గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంగారం సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్ ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమైనవని, ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, గ్రామంలో ఉన్న సమస్యలను దగ్గరగా చూసి, గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వాటికి శాశ్వతమైన పరిష్కారాలు చూపడానికి నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని, రాయిపల్లి (డి) గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి, ప్రతి ఇంటికి తాగునీరు నిరంతరాయంగా అందాలి, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా వీధులు వెలుగులతో నిండాలి, ఇవన్నీ గ్రామ అభివృద్ధికి పునాది ఆయన పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాలు, అవకాశాలు అవసరమని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలని, వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, ఆదరణ తప్పనిసరి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నేరుగా అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా పారదర్శక పాలనను అందిస్తానని, గ్రామం మొత్తం శుభ్రత,శాంతి,సౌహార్దతతో నిండిపోయేలా ప్రతి చర్య తీసుకోవడానికి నేను కట్టుబడి ఉన్నానని, రాయిపల్లి (డి) గ్రామం అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలంటే ప్రజల సహకారం,విశ్వాసం, ఆశీర్వాదం చాలా అవసరంమని, నా సేవను అంగీకరించి నాకు మద్దతు ఇస్తే, ఈ గ్రామాన్ని ప్రతి ఒక్కరు గర్వపడే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా శక్తి, సమయం, కృషి అంతా వెచ్చిస్తానని అన్నారు. మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనందరం కలిసి రాయిపల్లి (డి) గ్రామన్ని అభివృద్ధి కొత్త దిశను ఇవ్వగలమని, మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి అవసరం అదే నా సంకల్పం అని అన్నారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గంగారం సంజీవరెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి

**ఆవకాశం ఇవ్వండి... అభివృద్ధి చూడండి..!**

**యువతకు ఉపాధి... మహిళ సంఘాల బలోపేతం**

**బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి**





**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి రోజు రోజుకూ పెరుగుతోంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని గ్రామం మొత్తం ఎన్నికల సందడి తారస్థాయికి చేరగా బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి గంగారం గోవర్ధన్ రెడ్డి ప్రచారంలో చురుకుదనం చూపుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. "అభివృద్ధి చేసి చూపిస్తాం" అనే నినాదంతో ప్రజల్లో మంచి స్పందనను సొంతం చేసుకుంటున్నారు.అభివృద్ధే ప్రధాన లక్ష్యం తామెదుర్కొంటున్న గ్రామ సమస్యలను పరిష్కరించడం, రాయిపల్లి (డి) గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తన లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, త్రాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా మహిళా సంఘాల బలోపేతం యువతకు ఉపాధి ఆవకాశాలు వృద్ధుల సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు.ప్రజల్లో మంచి ఆదరణ గ్రామస్థులు చాలామంది ఆయన ప్రచారానికి పాజిటివ్‌గా స్పందిస్తున్నారు."ఈసారి అభివృద్ధి చేయగలిగేది గోవర్ధన్ రెడ్డి మాత్రమే" అని కొందరు బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రచారం సమయంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో కలిసి నినాదాలు చేస్తున్నారు. తమ కత్తెర గుర్తుకు ఓటు వేసి మార్పును అందించగల నాయకులుగా గోవర్ధన్ రెడ్డి పేరు స్పష్టంగా వినిపిస్తోంది. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ వార్డు మెంబర్లుగా పోటి చేస్తున్న సభ్యులు, గ్రామస్థులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ బాధితులకు అందజేత

**జిన్నారం మేజర్ న్యూస్:**



గ్రేటర్ బొల్లారం పరిధిలోని కవిత అనే మహిళ బుధవారం ఉదయం 5 గంటలకు బొల్లారం నుంచి హనుమకొండకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కింది. బస్సులో కొంత దూరం వెళ్ళాక భుజానికి ఉండాల్సిన హ్యాండ్ బ్యాగ్ చేజార్చుకుంది. హ్యాండ్ బ్యాగ్ కనిపించకపోవడంతో బస్సులో వెతికిన లభించలేదు.బ్యాగు పోగొట్టుకోవడంతో పోలీసులను ఆశ్రయించింది. బ్యాగులో నాలుగు తులాల విలువైన బంగారు గొలుసుతోపాటు పాస్ పుస్తకాలు ఉన్నాయని పోలీసులకు తెలిపింది.సిఐ ఎం.రవీందర్ రెడ్డి స్థానికంగా సీసీ కెమెరాలు పరిశీలించారు. గ్రేటర్ బొల్లారం కి చెందిన మంజుల అనే మహిళకు హ్యాండ్ బ్యాగ్ దొరకడంతో పోలీస్ స్టేషన్కు వచ్చి బాధితులకు పోలీసుల సమక్షంలో అప్పగించింది. నిజాయితీగా పోగొట్టుకున్న బంగారు గొలుసు, పాస్ పుస్తకాలను అప్పగించిన మంజులను బాధితులు, పోలీసులు అభినందించారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై సుజిత్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్**




సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థులందరు అప్రమత్తంగా ఉండాలని హద్నూర్ ఎస్సై సుజిత్ అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో జిల్లా కలెక్టరేట్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుజిత్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి తమకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులందరూ గుర్తించి బాగా చదివి మంచి ర్యాంకు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆధ్యాపక బృందం , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి విద్యా సాగర్

**జహీరాబాద్, మేజర్ న్యూస్**

కోహిర్ మండల పరిధిలోని చింతల్ గట్టు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి రోజు రోజుకూ పెరుగుతోంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని గ్రామం మొత్తం ఎన్నికల సందడి తారస్థాయికి చేరగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి విద్యా సాగర్ ప్రచారంలో చురుకుదనం చూపుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. "ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం" అనే నినాదంతో ప్రజల్లో మంచి స్పందనను సొంతం చేసుకుంటున్నారు.అభివృద్ధే ప్రధాన లక్ష్యం తామెదుర్కొంటున్న గ్రామ సమస్యలను పరిష్కరించడం, చింతల్ గట్టు గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తన లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, త్రాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా మహిళా సంఘాల బలోపేతం యువతకు ఉపాధి ఆవకాశాలు వృద్ధుల సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు.ప్రజల్లో మంచి ఆదరణ గ్రామస్థులు చాలామంది ఆయన ప్రచారానికి పాజిటివ్‌గా స్పందిస్తున్నారు."ఈసారి అభివృద్ధి చేయగలిగేది విద్యా సాగర్ మాత్రమే" అని కొందరు బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రచారం సమయంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో కలిసి నినాదాలు చేస్తున్నారు. తమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి మార్పును అందించగల నాయకులుగా విద్యా సాగర్ పేరు స్పష్టంగా వినిపిస్తోంది. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ వార్డు మెంబర్లుగా పోటి చేస్తున్న సభ్యులు, గ్రామస్థులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

